సంపుటి :02 సంచిక :98 పేజీలు :04

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

సోమవారం 02, జూన్ 2025

ఉష్ణోగ్రతలు

కనిష్ఠం : 28

గరిష్ఠం : 35





# అవతరణ సంబురం



- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రులు, ప్రభుత్వ విప్ లు, ఎమ్మెల్యేలు తదితరులు
- పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరణ
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రాలు, శాసనసభ నియోజకవర్గ కేంద్రాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఖిలా వరంగల్ లోని ఖుష్ మహల్ ప్రాంగణంలో వరంగల్ జిల్లా రాష్ట్ర అవతరణ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, వర్ధన్నపేట, పరకాల ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, డీసీపీ అంకిత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. - అక్షరదర్బార్, వరంగల్

02



- రియల్టర్ల బాగోతం, అక్రమ రిజిస్ట్రేషన్లపై 'అక్షరదర్బార్' లో వరస కథనాలు



# ఇల్లీగల్

02

- ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వెంచర్లు
- టెంపరరీ రోడ్లు, చుట్టూ కాంపౌండ్, మధ్యన ప్లాట్లతో ఆకర్షణీయంగా తయారు
- మామునూరు ఎయిర్ పోర్ట్, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్, వ్యాగన్ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో అడ్డూ అదుపు లేకుండా రూపుదిద్దుకుంటున్న వైనం

రియల్టర్లు పలువురు అక్రమాలకు పాల్పడుతున్నారు. రియల్ ఎస్టేట్ బిజినెస్ లో ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తున్నారు. తమ స్వప్రయోజనాల కోసం ప్లాట్ల కొనుగోలుదారులను చీటింగ్ చేస్తున్నారు. రైతుల భూములను కొనుగోలు చేసి లేఔట్ కు వెళ్లకుండా అక్రమ వెంచర్లుగా తీర్చిదిద్దుతున్నారు. ఈ క్రమంలో కొందరు వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా (నాలా కన్వర్షన్) చేసి ప్లాట్లుగా విక్రయిస్తుండగా మరికొందరు నాలా కన్వర్షన్ చేయకుండానే ప్లాట్లుగా చేసి మార్కెట్ లో పెడుతున్నారు. మ్యాప్ రూపొందించి, చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, తాత్కాలిక రోడ్లు వేసి, హద్దు రాళ్లు ఏర్పాటు చేసి ఆకర్షణీయంగా తయారుచేసిన అక్రమ వెంచర్ల లోని ప్లాట్లను కొనుగోలుదారుల ముందు పెడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వెంచర్లను అడ్డుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో రియల్టర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా నడుస్తోంది. ఈ పరిస్థితుల్లో మామునూరు ఎయిర్ పోర్ట్, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్, నిర్మాణంలో ఉన్న వ్యాగన్ ఫ్యాక్టరీ పరిసర గ్రామాలు, తదితర ప్రాంతాల్లో రియల్టర్ల అక్రమ దందా, నాన్ లేఔట్ వెంచర్లలో దర్జాగా రిజిస్ట్రేషన్లపై 'అక్షరదర్బార్' పత్రికలో నేటి నుంచి వరుస కథనాలు. - అక్షరదర్బార్, వరంగల్





# అధ్యక్షుడిగా వెంకటేశ్వర్ రావు

- ప్రశాంతంగా ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఎన్నికలు
- ఆసక్తికర పోటీలో నడిపల్లిని వరించిన విజయం
- ఉత్కంఠ పోరులో 8 మంది కార్యవర్గ సభ్యుల గెలుపు
- విజేతలకు శుభాకాంక్షల వెల్లువ

అక్షరదర్బార్, హనుమకొండ: ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఆద్యంతం సాధారణ ఎన్నికలను తలపించాయి. ఉత్కంఠ రేపిన ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా నడిపల్లి వెంకటేశ్వరరావు గెలిచారు. ఎనిమిది మంది కార్యవర్గ సభ్యుల ఎన్నిక కోసం జరిగిన పోలింగ్ లో ఆయన ప్యానెల్ కు చెందిన ఐదుగురు అభ్యర్థులు విజయం సాధించారు. హనుమకొండ హంటర్ రోడ్డు లోని వెలమ సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఎన్నికల పోలింగ్ జరిగింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగింది. ఎన్నికల షెడ్యూల్ మే 4న వెలువడగా మే 23 నుంచి 24 వరకు నామినేషన్ల స్వీకరణ, 25న నామినేషన్ల పరిశీలన, అర్హుల జాబితా ప్రకటన, 26 నుంచి 28వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ, 28న అభ్యర్థుల తుది జాబితా వెల్లడి జరిగింది. నామినేషన్ల ఉపసంహరణతో ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, సంయుక్త కార్యదర్శి పదవులతో పాటు నలుగురు కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవమైంది. ఉపాధ్యక్షులుగా టి శ్యాంసుందర్ రావు, తక్కలపల్లి రవీందర్ రావు, పిన్నింటి బాలచందర్ రావు, ప్రధాన కార్యదర్శిగా కాకులమర్రి ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా సిద్దూరి స్వామిరావు, సంయుక్త కార్యదర్శిగా పల్లెపాటి విద్యాసాగర్ రావు, కార్యవర్గ సభ్యులుగా పుస్కూరి రఘు కుమార్, గండ్ర ప్రభాకర్ రావు, టి బలరామారావు, ఎం రవీందర్ రావు ఏకగ్రీవం అయ్యారు.

## ఎన్నిక జరిగినవి...

సంఘం అధ్యక్ష పదవికి, ఎనిమిది మంది కార్యవర్గ సభ్యుల ఎన్నికకు ఎలక్షన్ జరిగింది. అధ్యక్ష పదవికి పేరాల మధుసూదన్ రావు, నడిపల్లి వెంకటేశ్వరరావు పోటీపడ్డారు. 8 మంది కార్యవర్గ సభ్యుల ఎన్నిక కోసం 17 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అధ్యక్ష పదవి, కార్యవర్గ సభ్యులకు నువ్వా నేనా అనే రీతిలో సాగిన ఆసక్తికర పోరులో అధ్యక్షుడిగా విజయం నడిపల్లి వెంకటేశ్వరరావును వరించింది. ఆదివారం సంఘంలోని సభ్యులు ఉత్సాహంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత సాయంత్రం ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. రాత్రి బాగా పోయిన తర్వాత ఫలితాలు వెలుపడ్డాయి. మధుసూదన్ రావు, వెంకటేశ్వరరావు మధ్య జరిగిన ఆసక్తికర పోటీలో వెంకటేశ్వరరావు గెలుపొందారు. కార్యవర్గ సభ్యులుగా చెన్నమనేని జయశ్రీ, గుజ్జ గోపాల్ రావు, తక్కలపల్లి అమృతరావు, గండ్ర గోపాల్ రావు, లింగంపల్లి పాపారావు, పిన్నింటి వెంకటేశ్వర్ రావు, జలగం రంజిత్ కుమార్, ఎన్నమనేని శ్రీనివాసరావు విజయం సాధించారు. విజేతలకు సంఘం నేతలు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.





# ఇల్లీగల్

- ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వెంచర్లు
- టెంపరరీ రోడ్లు, చుట్టూ కాంపౌండ్, మధ్యన ప్లాట్లతో ఆకర్షణీయంగా తయారు
- మామునూరు ఎయిర్ పోర్ట్, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్, వ్యాగన్ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో అడ్డూ అదుపు లేకుండా రూపుదిద్దుకుంటున్న వైనం
- కనీసం నాలా కన్వర్షన్ సైతం లేకుండా కొన్ని వెంచర్లు.. వాటిలోని ప్లాట్ల అమ్మకం
- రిజిస్ట్రేషన్ కోసం రియల్టర్ల చుట్టూ తిరుగుతున్న కొనుగోలుదారులు
- కొన్ని నాన్ లేఔట్ వెంచర్లలోని ప్లాట్లు దర్జాగా రిజిస్ట్రేషన్
- రియల్టర్ల బాగోతం, అక్రమ రిజిస్ట్రేషన్లపై 'అక్షరదర్బార్' లో వరస కథనాలు

అక్షరదర్బార్, వరంగల్ : రియల్టర్లు పలువురు అక్రమాలకు పాల్పడుతున్నారు. రియల్ ఎస్టేట్ బిజినెస్ లో ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తున్నారు. తమ స్వప్రయోజనాల కోసం ప్లాట్ల కొనుగోలుదారులను చీటింగ్ చేస్తున్నారు. రైతుల భూములను కొనుగోలు చేసి లేఔట్ కు వెళ్లకుండా అక్రమ వెంచర్లుగా తీర్చిదిద్దుతున్నారు. ఈ క్రమంలో కొందరు వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా (నాలా కన్వర్షన్) చేసి ప్లాట్లుగా విక్రయిస్తుండగా మరికొందరు నాలా కన్వర్షన్ చేయకుండానే ప్లాట్లుగా చేసి మార్కెట్ లో పెడుతున్నారు. మ్యాప్ రూపొందించి, చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, తాత్కాలిక రోడ్లు వేసి, హద్దు రాళ్లు ఏర్పాటు చేసి ఆకర్షణీయంగా తయారుచేసిన అక్రమ వెంచర్లలోని ప్లాట్లను కొనుగోలుదారుల ముందు పెడుతున్నారు. తాము నిర్ణయించిన రేటు ప్రకారం కొనుగోలుదారుల నుంచి భయానా, వాయిదాల డబ్బు తీసుకొని రిజిస్ట్రేషన్ కోసం గడువు పెడుతున్నారు. చివరకు ఈ నాన్ లేఅవుట్ వెంచర్ల లోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేయడానికి సుముఖత వ్యక్తం చేస్తే ప్లాట్ల కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్ జరుగుతుంది. లేదంటే నెలల తరబడి రిజిస్ట్రేషన్ కోసం అక్రమ వెంచర్లలోని ప్లాట్ల కొనుగోలుదారులు రియల్టర్ల చుట్టు తిరుగుతున్న పరిస్థితి కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న వెంచర్లను అడ్డుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో రియల్టర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా నడుస్తోంది. ఈ పరిస్థితుల్లో మామునూరు ఎయిర్ పోర్ట్, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్, నిర్మాణంలో ఉన్న వ్యాగన్ ఫ్యాక్టరీ పరిసర గ్రామాలు, తదితర ప్రాంతాల్లో రియల్టర్ల అక్రమ దందా, నాన్ లేఔట్ వెంచర్లలో దర్జాగా రిజిస్ట్రేషన్లపై 'అక్షరదర్బార్' పత్రికలో నేటి నుంచి వరుస కథనాలు.



# అవతరణ సంబురం





- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రులు, ప్రభుత్వ విప్ లు, ఎమ్మెల్యేలు తదితరులు
- పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరణ
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

అక్షర దర్బార్, వరంగల్: రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రాలు, శాసనసభ నియోజకవర్గ కేంద్రాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఖిలావరంగల్ లోని ఖుష్ మహల్ ప్రాంగణంలో వరంగల్ జిల్లా రాష్ట్ర అవతరణ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, వర్ధన్నపేట, పరకాల ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద, డీసీపీ అంకిత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భూపాలపల్లిలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే,ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఆయా శాసనసభ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. వివిధ ప్రభుత్వ శాఖలు ఆయా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలు తిలకించారు. ఆయా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.







# జేఈఈ అడ్వాన్స్డ్ లో ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థుల ప్రభంజనం

అక్షర దర్బార్, వరంగల్ : సోమవారం ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్డ్ 2025 ఫలితాల్లో ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల యాకుబ్ పుర విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఐపీఈ 2025 ఫలితాలలో కూడా గిరిజన గురుకుల బాలుర విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ ను ఈ కళాశాల విద్యార్థులు సాధించారు. భూక్య రాహుల్ ఆల్ ఇండియా 124 ర్యాంకు, కె.వంశీ కుమార్ 1689, ఎం ఈశ్వర్ 2066 ర్యాంకులు సాధించారు. మరో ముగ్గురు విద్యార్థులు ప్రిప రేటరీ ఐఐటి ర్యాంకులు సాధించారు. ఎం వినయ్ కుమార్ 228, భూక్య వీరన్న 683, మాలోతు రాకేష్ 1134





ఐఐటీ ప్రిపరేషన్ సాధించారని ట్రైబల్ వెల్ఫేర్ సీఓఈ కళాశాల ప్రిన్సిపాల్ బి.మధు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను డిప్యూటీ సెక్రటరీ డిఎస్ వెంకన్న అభినందించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.









## రెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించాలి

**భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: జూన్ 3వ తేదీ నుండి ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులు సమర్థవంతంగా, లక్ష్యాలను చేరుకునే విధంగా నిర్వహించాలని సోమవారం భూపాలపల్లి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి రెవెన్యూ సదస్సులపై రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూకు సంబంధించిన సమస్యలు గ్రామ స్థాయిలోనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడానికి రెవెన్యూ సదస్సులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసిల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి రెవెన్యూ సదస్సులు

- చిట్యాల మండలంలో అన్ని ఏర్పాట్లు
- తహసీల్దార్ ఇమామ్ బాబా

అక్షర దర్బార్, చిట్యాల : భూ భారతి -2025 చట్టంలో భాగంగా చిట్యాల మండలములో రేపటి నుండి 20వ తారీకు వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని స్థానిక తహసిల్దార్ ఇమామ్ బాబా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రతి రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు ఉంటాయన్నారు. ఈనెల 3న అందుకు తండా గ్రామంలోని రైతు వేదికలో,4న చల్లగరిగలోనే గ్రామపంచాయతీ కార్యాలయంలో,5 న చిట్యాల మండల కేంద్రంలోని రైతు వేదిక నందు, 6 న ఎంపీపీ ఎస్ దూదిపల్లి నందు, 9న గిద్ద ముత్తారం గ్రామపంచాయతీ నందు,10 న గోపాలపూర్ జడ్పి హెచ్ఎస్ పాఠశాల నందు,11 న జడలు పేట గ్రామపంచాయతీ నందు, 12 న జూకల్లు రైతు వేదిక నందు, 13 న కైలాపూర్ గ్రామపంచాయతీ నందు, 14 న కాల్వపల్లి ఎంపీపీ ఎస్ నందు, 15 న ముచ్చినిపర్తి గ్రామపంచాయతీ నందు,16 న నవాబు పేట గ్రామపంచాయతీ నందు, 17 నైన్ పాక రైతు వేదిక నందు, 18 న తిరుమలాపురం గ్రామపంచాయతీ నందు, 19 న వెంచరాని ఎంపీపీ ఎస్ నందు, 20 న ఉడుతల రైతు వేదిక నందు రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ తెలిపారు. రైతులు భూములకు సంబంధించిన సమస్యలు ఉన్నట్లయితే ఇట్టి రెవిన్యూ సదస్సుల ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.



## చేపల వేటకు వెళ్లి ఇద్దరు మృతి

అక్షరదర్బార్, నడికూడ: హనుమకొండ జిల్లా నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. సోమవారం చేపల వేటకు వెళ్లిన ఇద్దరు వ్యక్తులు ప్రమాదవశాత్తు మృతి చెందారు. మృతులను కూరాకుల సురేందర్ (45), వీర్ల వర్షిత్ (15) గా గుర్తించారు. మృతుల కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. పరకాల పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## దూసుకొచ్చిన మృత్యువు


- ఇంటి ముందు కూర్చున్న ఇద్దరు మృతి
- కాటారం మండలంలోని గంగారం వద్ద ఘటన



అక్షరదర్బార్, కాటారం: భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గంగారం గ్రామం వద్ద సోమవారం మధ్యాహ్నం ఓ కారు బీభత్సం సృష్టించింది. ఇంటిముందు కూర్చున్న వ్యక్తుల పైకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం హైదరాబాద్ దిల్ షుక్ నగర్ కు చెందిన కొందరు వ్యక్తులు ఒక కారులో మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం చేరుకున్నారు. మధ్యాహ్నం తిరిగి హైదరాబాదుకు బయలుదేరారు. కొద్దిసేపటికే వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి గంగారం గ్రామం వద్ద రోడ్డు పక్కన ఉన్న తమ ఇంటి ముందు కూర్చున్న వ్యక్తులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో వృద్ధురాలు మరుపాక మధునమ్మ అక్కడికక్కడే మరణించగా తీవ్రంగా గాయపడిన నీలారపు బాలయ్య (70)ని చికిత్స కోసం భూపాలపల్లికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. కారులో ఉన్న వ్యక్తులు డ్రైవర్ సహా కారును సంఘటన స్థలంలో వదిలేసి పరార్ అయ్యారు. కాటారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫర్టిలైజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండల ఎరువులు పురుగుమందులు మరియు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం పరకాల ఫర్టిలైజర్స్ మాజీ అధ్యక్షులు సూర్యదేవర సదానందం అధ్యక్షతన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వర్ణ గార్డెన్లో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్, వరంగల్ ఉమ్మడి జిల్లా ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ సీడ్స్ జిల్లా అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగాఎన్నికైన అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా నవత బ్రదర్స్ శివాజీ , కోశాధికారిగా మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ , ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను సూర్యదేవర సదానందం ప్రమాణ స్వీకారం చెపించడం జరిగింది.




www.aksharadarbar.com
అక్షర దర్బార్ Voice of the people

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా వేడుకలు
- జాతీయ జెండాలను ఆవిష్కరించిన నాయకులు
- పలు చోట్ల స్వీట్లు పంపిణీ

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణములో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలబోజు శ్రీనివాస చారి ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు , చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితవాని , పోక్సో కోర్టు స్పెషల్ పి.పి విష్ణువర్ధన్ రావు , లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ శ్రీమ తి కంప అక్షయ జి. ప్రియాంక , సీనియర్ న్యాయవాదులు కూనూరి సురేష్ కుమార్ , భూక్యా రమేష్ నాయక్ సంగేమ్ రవీందర్ , వేశాల రవీందర్ , అశోక్ రెడ్డి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### నర్సంపేటలో..

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో విద్యా సంస్థల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష అరువది ఏళ్ల ఆరాటం ప్రజల ఆత్మగౌరవ పోరాట ఎంతో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహ రాములు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న),శీలం సత్యనారాయణ, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అనూష - అశోక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ పాదిల్లా రాంచందర్, జిల్లా యువ మోర్చా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, నూనె రంజిత్,చిలువేరు అన్వేష్, బిజెపి ప్రధాన కార్యదర్శులు సూత్రపు సరిత, కందికొండ శ్రీనివాస్, తాళ్లపల్లి రాము, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, వరంగంటి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

### చిట్యాలలో..

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు అంగన్వాడి సెంటర్లు గ్రామపంచాయతీలు ఇతర ప్రాంతాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను పార్టీ జెండాను రవీందర్ ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. బిజెపి ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ అధికారుల ఆధ్వర్యంలో మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొగిలి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

### కేసముద్రం మండలంలో..

అక్షర దర్బార్,కేసముద్రం : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం కేసముద్రం మండలంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో క్రాంతి,తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ వివేక్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మురళీధర్ రాజ్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రసన్నా రాణి, వ్యవసాయ మార్కెట్లో చైర్మన్ గంట సంజీవరెడ్డి, అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ పాఠశాలలలో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో డిటి ఎర్రయ్య,సూపర్డెంట్ సత్య ప్రకాష్,ఆర్ఐ సౌజన్య,ఎంపీవో,ఏపిఓ తదితరులు పాల్గొన్నారు.

------------------------------

### జిల్లా పోలీస్ పోలీసు కార్యాలయంలో..

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం, అభివృద్ధి చెందడంలో రాష్టం కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. సమాజం ప్రశాంత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ సేవలను గురించి ప్రసంగించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆంగోతు నరేష్ కుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ వి. శ్రీనివాస్, డీఎస్పీలు సంపత్ రావు, నారాయణ నాయక్, డిపిఓ ఏవో వసీం ఫర్హాన, జిల్లా పరిధిలోని సీఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు పాల్గొన్నారు.

### పరకాలలో..

అక్షర దర్బార్, పరకాల : సోమవారం పరకాల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమర ధామంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దశాబ్దాల నిరీక్షణ ఫలితం ఎన్నో ప్రాణ త్యాగాలకు సమాధానం మన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని తెలిపారు.

### మొగుళ్ళపల్లి మండలంలో..

అక్షర దర్బార్, మొగుళ్ళ పల్లి: మొగుళ్ళ పల్లి మండల వ్యాప్తంగా జూన్ 2 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై బి అశోక్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బలుగూరి తిరుపతిరావు. కాంగ్రెస పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మహ్మద్ రఫీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి. మండలంలోని మొట్లపల్లి జడ్పీఎస్ఎస్ హైస్కూల్లో హెచ్ఎం లింగాల కుమారస్వామి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సుజాత గూడూరి రఘుపతి రెడ్డిలు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

### అమరులత్యాగ ఫలితమే తెలంగాణ

అక్షర దర్బార్, కేసముద్రం : అమరులత్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ అమరులను స్మరిస్తూ వారికి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్,మాజీ జెడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు నజీర్,మాజీ ఉపసర్పంచ్ శివకుమార్, ధనసరి మాజీ సర్పంచ్ శ్రీవాణి రవీందర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు నజ్జు,మాజీ ఎంపిటిసి సట్ల వెంకన్న,మాజీ వార్డ్ నెంబర్ నర్సింగం వెంకటేశ్వర్లు,లలిత,వెంకన్న చిట్యాల వీరన్న,బిర్రు వెంకన్న పాల్గొన్నారు.

### అమరుల త్యాగాల స్మృతిలో రాష్ట్రంలో ప్రజాపాలన

అక్షర దర్బార్,శాయంపేట : తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్రాన్ని సుసంపన్నం చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుచ్చిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా, సాంకేతికంగా పురోగతి చెందుతుందని అన్నారు. సంస్కృతి సంప్రదాయాలలో పాటు పర్యావరణంలో ప్రపంచం తెలంగాణ వైపు చూస్తుందని కొనియాడారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చల్లా చక్రపాణి, దుబాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, చిందం రవి, మసికే కుమార్, సాధు నాగరాజు, మరపెల్లి రాజేందర్, బాసని రవి, వరదరాజు, ప్రపంచ రెడ్డి, లడే రాజ్ కుమార్, పత్తి శీను, సుదర్శన్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

**- రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య**




అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: అభివృద్ధి సంక్షేమంలో మన రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధి విచ్చేసిన ఆయన అమర వీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయానికి చేరుకుని పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ శాఖల ద్వారా అమలు జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్ద పీట వేసిన ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో 6 వేల 384 సంఘాలకు 255 కోట్ల 82 లక్షలు బ్యాంకు లింకేజి రుణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3 వేల 98 సంఘాలకు 256 కోట్ల మంజూరు చేశాం. 6 వేల 255 సంఘాలకు 10 కోట్ల 53 లక్షలు వడ్డీలేని రుణాలు మంజూరు చేశామన్నారు. స్త్రీనిధి గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాధులు పెంపుకు చేపట్టిన ఈ పథకానికి 24 కోట్ల 56 లక్షలు బ్యాంకు రుణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 16 కోట్ల 37 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. మహిళాశక్తి మహిళల ఆర్థిక స్వావలంబనకు మహిళాశక్తి చేపట్టామని, మహిళా శక్తి క్యాంటీన్లు బ్రాండ్ గా ఎదిగి ఆదర్శంగా నిలిచేందుకు అవగాహన కల్పించామన్నారు.